విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 03, అక్టోబర్ 2024

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి : వామపక్ష కార్మిక సంఘాలు

విశాలాంధ్ర – నంద్యాల : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర మెయిన్ రోడ్‌లో ఏఐటీయూసీ, సీఐటీయూల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె.ప్రసాదు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాల కృష్ణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యేసురత్నంలు హాజరయ్యారు. ఈ నిరసన దీక్షలను సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, సీఐటీయూ సీనియర్ నాయకులు మద్దులు ప్రారంభించారు. ఈ దీక్షలకు ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.బాలకృష్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల వెంకట్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుంకయ్య, నాగరాజులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు సాధించడం కోసం 64 మంది సీపీఐ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా, విద్యార్థి యువజన నాయకులు 32 మంది ప్రాణ బలిదానం, రైతులు 20 వేల ఎకరాలకు పైగా విశాఖ ఉక్కు కోసం త్యాగం చేశారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు లక్ష మందికి పైగా ఉద్యోగ ఉపాధినిస్తున్న విశాఖ ఉక్కును కార్పొరేట్ సంస్థలకు ప్రధానంగా ఆదాని, అంబానీలకు అమ్మేస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల బహిరంగ సభల్లో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా కాపాడుతామని, ఎంపీలుగా అందర్నీ గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని, అవసరమైతే పోరాటంలో ఉంటామని హామీ ఇచ్చారన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుంటే కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తుంటే చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖ ఉక్కులో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ ఉపాధిలో ఉన్న 2 లక్షల మంది జీవితాలను రోడ్డుపాలు చేశారని వారు ఆగ్రహించారు. పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబుకు తిరుపతి లడ్డు మీద, గొడ్డు నెయ్యి మీద ఉన్న ధ్యాస, విశాఖ ఉక్కు ఉద్యోగ కార్మికుల మీద ఈ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం మీద ధ్యాస లేకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్డీఏ ప్రభుత్వాలే కనుక విశాఖ ఉక్కు ప్రవేటీకరణ ఆపకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు ఈశ్వరమ్మ రమేష్ ఆనంద్ సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గౌస్ లక్ష్మణ్ అనేక మంది కార్మిక సంఘాల లీడర్లు కార్మికులు నిరసన దీక్షలో పాల్గొన్నారు. నిరసన దీక్షకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోస్పాడు, లక్ష్మీదేవి, రజిత, వర్కింగ్ ప్రెసిడెంట్ సెమీమ్ బేగం, డోన్ లక్ష్మీదేవి, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

శుద్ధ జల కేంద్రానికి రాజకీయ గ్రహణం

రెండ్రోజులుగా మూతపడ్డ కేంద్రం

తాగు నీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర–కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని దస్తగిరి స్వామి కట్ట ఎదురుగా ఉన్న శుద్ధ జలకేంద్రానికి రాజకీయ గ్రహణం పట్టుకుంది. మళ్ళీ రెండు రోజుల క్రితం రాజకీయ కారణాలతో మినరల్ వాటర్ ప్లాంట్ మూతపడడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలకు శుద్ధ జలాన్ని అందించేందుకు ప్రభుత్వం రెండు చోట్ల ప్లాంట్లను ఏర్పాటు చేసింది. మూతపడ్డ మినరల్ వాటర్ ప్లాంట్ గ్రామ మధ్యలో ఉండడంతో పాటు ప్రజలందరికీ అందుబాటులో ఉన్నది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార పార్టీకి చెందిన కొందరు మినరల్ వాటర్ ప్లాంట్‌ను తమ ఆధీనంలో తెచ్చుకోవ దానికి నెల రోజుల కిందట ప్రయత్నం చేయడంతో నాలుగు రోజులు అప్పట్లో మూతపడ్డది. మళ్లీ రెండు రోజుల కిందట అధికారులు వచ్చి తాళం వేసి ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ కుపైన మరో తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో త్రాగునీరు సరఫరా లేక ప్రజలు మళ్లీ ఇబ్బంది పడుతున్నారు. శుద్ధ జల కేంద్రంలో పని చేసే వ్యక్తిని తొలగించడానికే అధికారులతో అడ్డంకులు సృష్టిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ సర్పంచ్‌గా వైసీపీ మద్దతు దారు ఉండడంతో శుద్ధ జల కేంద్రంలో పనిచేసే వ్యక్తిని తొలగించడానికి అడ్డంకి ఏర్పడినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఆధీనంలో శుద్ధ జల కేంద్రం లేకపోవడంతోనే సమస్య తలెత్తుతున్నట్లు భావిస్తున్నారు. ఏదేమైనా అధికార, విపక్ష రాజకీయా సుడిగుండంలో శుద్ధ జల కేంద్రం చిక్కుకోవడంతో ప్రజలకు త్రాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు.

ప్రమాదవశాత్తు మహిళ మృతి

విశాలాంధ్ర – ప్యాపిలి: మండల పరిధిలోని బుధవారం బావిపల్లి గ్రామ సమీపంలో బంగారమ్మ గుట్ట వద్ద బోయ ఈరమ్మ (50) వజ్రాలు వెతుకుతుం డగా ప్రమాదవశాత్తు కాలుజారి రాళ్ల మీదపడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు కోడుమూరు మండలం మెరుగుదొడ్డి గ్రామా నికి చెందినది. ఈమె గత నాలుగు రోజుల కిందట తన సొంత గ్రామం నుండి వజ్రాల వేట కొనసాగిస్తుంది. బంగారమ్మ గుట్ట దగ్గర రాళ్లల్లో కాలు జారి పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతు రాలి బంధువులు ఫిర్యాదు మేరకు ఎస్సై నాగార్జున కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా బెడదల మహేష్ రెడ్డి

విశాలాంధ్ర–బనగానపల్లె: మండలం లోని పాతపాడు గ్రామ సర్పంచు బెడదల మహేశ్వరరెడ్డి జిల్లాలో ఉత్తమ గ్రామసర్పంచ్‌గా అవార్డ్ అందుకున్నారు. గాంధీ జయంతి వేడుకల సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని సెంటినరీ హాల్లో స్వచ్ఛత హీ సేవా అవార్డ్ ప్రదాన కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలు ఈ అవార్డును అందజేశారు. బెడదల మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ తాను సర్పం చ్‌గా ఎన్నికైనప్పటి నుంచి గ్రామ అభివృద్ధికి బనగానపల్లె ఆర్ అండ్‌బీశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మండల అధికారుల సహకారం మరువలేనిదన్నారు.

సమస్యలపై చర్చల్లేని గ్రామసభ

విశాలాంధ్ర– వెలుగోడు : సమస్యలపై ఎలాంటి చర్చలు లేకుండా గ్రామ సభ మొక్కుబడిగా నిర్వహించారు. పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బుధవారం గ్రామ సర్పంచ్ వేల్పుల జయపాల్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. సర్పంచ్ ముందుగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. గ్రామ కార్యదర్శి హరిలీల, సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరయ్యారు. సర్పంచ్ అధికారులతో మాట్లాడుతూ నీటి సమస్య, వీధి దీపాలతోపాటు పలు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమ ప్రగతి నివేదికలను వారికి తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ బూర్గయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మల్లికార్జున, ఉప ఎంపీపీ నశిరుద్దీన్ బాబు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

సేవలకు సత్కారం

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న హరిత రాయబారులకు ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మేకల ఓబులేసులు శాలువలు కప్పి వారి సేవలను కొనియాడారు. బుధవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా చివరి రోజున హరిత రాయబారులను ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి జయరామిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన మద్యం పాలసీని సవరణ చేయాలి

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్: రాష్ట్రంలో గతంలో మాదిరిగానే మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించాలని, కూటమి ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన పాలసీని సవరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిజి రజిత డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి అధ్యక్షతన గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ షమీం బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శిజి రజిత, జిల్లా ఉపాధ్యక్షురాలు మృతుజాబి, డోన్ లక్ష్మీదేవిలు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానం వల్ల వీధి వీధినా మద్యం ఏరులై పారుతుందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రార్థన మందిరాలు దగ్గర ఏర్పాటు చేసిన మద్యం షాపులను రద్దు చేయాలని, ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులను ఏర్పాటు చేయడం వలన బాలికలు మహిళలు రహదారుల వెంట వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. ఇప్పటికీ మహిళలపై దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. ఇక నూతన మద్యం పాలసీతో ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తుందని, మద్యం మత్తులో ఏదైనా అఘాయిత్యాలకు పాల్పడితే అందుకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం తక్కువ ధరకే మద్యం అమ్మేందుకు చూపిస్తున్న శ్రద్ధ నిత్యవసరాల ధరలు పెరిగి ప్రజలు విలవిలలాడుతుంటే పెరిగిన ధరలను నియంత్రించేందుకు కూటమి ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం శోచనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గోస్పాడు మండల కార్యదర్శి జి.హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాళ్లు షిరిన్, మున్ని, మాధవి, సూర్య పద్మావతి, షమీనా, లతా, రామలక్ష్మి, లక్ష్మీదేవి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీ ఆలోచనలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందాం : మంత్రి

విశాలాంధ్ర – నంద్యాల : జాతిపిత మహాత్మా గాంధీ ఆలోచనలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా 15 రోజులపాటు పటిష్టంగా నిర్వహించారని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి ఆరోగ్యవంత సమాజ స్థాపనకు ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ పద్మజ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా, డీపీఓ మంజుల వాణి తదితరుల పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని నల్లగాలువ గ్రామ సచివాలయంలో బుధవారం నాడు గ్రామ సర్పంచ్ వి.వెంకటరమణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతినివ టీడీపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వి.నాగన్న, రమేషు, బాలరాజు, మాణిక్యం, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీదేవి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నంద్యాల : నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో తమ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఘనంగా మహాత్ముడి జయంతి నిర్వహించారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి, యువనేత ఎన్ఎండీ ఫిరోజ్ పాల్గొన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధి కారి మామిళ్ల నాగరాజు, జిల్లా చైర్మన్ ఎం.పీ.వి. రమణయ్య, మాజీ అధ్యక్షులు బాల అకాడమీ రవీంద్ర నాథ్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు పాల్గొన్నారు.

రుద్రవరం: మండల కేంద్రం తోపాటు పలు గ్రామాలలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారి వరలక్ష్మి, ఈవోపీఆర్డీ శ్రీనివాస శర్మ, సీనియర్ అసిస్టెంట్ షఢక్ బాబు, ఎంపీపీ బాలస్వామి, టీడీపీ మండల కన్వీనర్ లింగం వెంకటరంగనాయకుల శెట్టి, టీడీపీ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వరప్రసాద్ మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కోవెలకుంట్ల: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి కర్నాటిఅభిలాష్ నివాళ్లర్పించారు. ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పెండేకంటి సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కర్నాటి అభిలాష్, సలహాదారులు పెండేకంటి నాగరాజు, కోశాధికారి కొప్పరపు గంగాధర శెట్టి, శేష పణి తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎమ్పీపీ వీరభద్రుడు తెలిపారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిపారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్ రెడ్డి, చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ తులసమ్మ, గాంధీ సెంటర్‌లో ఆర్య వైశ్యసభ అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోటయ్యల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ మహబూబ్ దౌలా, ఈఓపీఆర్డీ తాహీర్ హుసేన్, తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, రంగయ్య, గిరిరాజా, గుత్తి నరసింహులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తొమ్మంద్రు మల్లికార్జున, ఎల్ఐసి నాగభూషణం, చెంచు సుబ్బారావు, క్రిష్ణం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్: జాతిపిత మహాత్మా గాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని దివంగత సర్పంచ్ ఎంఏకే జిలాని తనయుడు రైతు సంఘం నాయకులు మోమిన్ మునీర్ బాష, కృషి వంద్ల తోటల సంఘం అధ్యక్షుడు బైరాపురం మహబూబ్ బాషలు అన్నారు. బుధవారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్‌లోని రైతు సేవా సంఘం కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. రైతులు టైగర్ బాబు, ముసల మడుగు నబీస, దుబ్బ లింగమూర్తి, సముద్రాల శికామణి, గొడుగు శేఖర్, పెద్ద వీర్ల నబీసా, కట్టుబడి యూసుఫ్, రాజమత్ గారి ఇబ్రహీం, ముసలమడుగు మగ్బుల్, కవ్వ ఖాదర్, ముసలముడు రసూల్, నస్యం షఫీ ఉల్లా, ఉమర్ అలీ ఫరూక్, మంగలి సుబ్బరాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెలుగోడు : పట్టణంలోని గాంధీ నగర్‌లో మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు జరిగాయి. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నాయకులు నివాళులర్పించారు. గాంధీనగర్‌కు చెందిన మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం సయ్యద్ ముజీబ్, అమీర్ హంజా, గాంధీ యూత్ సభ్యులు, ఎంపీపీ లాలం రమేష్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, కాటే పోగు రమేష్, లిటిల్ ఏంజెల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులతో కలిసి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఖలీలుల్లా జనసేన నాయకులు షాలు బాష ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

/// సంక్షిప్త సమాచారం ///

వరద బాధితులకు చేయూత..

విశాలాంధ్ర – డోన్ రూరల్: వరద బాధితులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని డోన్ పెన్షనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు భాను సింగ్ అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్‌లో గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం భాను సింగ్ మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో జరిగిన వరద బాధితులకు అండగా నిలిచి తమ వంతు సహాయ పడడం మానవ ధర్మమని, అందుకు పెన్షనర్స్ అసో షియేషన్ తరపున రూ.10.25 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కోశాధికారి గోపాల్, ఆర్గనైజర్ రామదాసు రెడ్డి, మౌలాలి, హుస్సేన్ సాహెబ్, దాసప్ప, నరసింహులు, పద్మావతమ్మ, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

జీవ వైవిద్యాన్ని కాపాడుకుందాం..

విశాలాంధ్ర – రుద్రవరం: వన్య ప్రాణులను రక్షించి, జీవవైవిద్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఫారెస్ట్ సెక్షన్ అధికారులు శ్రీనివాసరెడ్డి, రాణెమ్మ తెలిపారు. బుధవారం వన్య ప్రాణి వారోత్సవాల సందర్భంగా నరసాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో వారు మాట్లాడుతూ వన్య ప్రాణుల ఆవాసా లను సంరక్షించి జీవ వైవిద్యాన్ని పరిరక్షించాలన్నారు. బాటసారులు, వాహనదారులు అటవీ ప్రాంతంలో రోడ్డుపై ఆహార పదార్థాలను వేయకూడదన్నారు. ఫారెస్ట్ బీట్ అధికారులు నరసింహ రెడ్డి, సురేంద్ర గౌడ్, చెక్ పోస్ట్ అధికారి వెంకటేశ్వర రెడ్డి, చెక్ పోస్ట్ వాచర్ దానమయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల ప్రణాళిక రూపొందించండి..

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025–26 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన ప్రణాళికల తయారీకి గ్రామ సభ తీర్మానాలు ఎంతో అవసరమని ఎంపీడీవో ఉమా మహేశ్వర రావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో గ్రామ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఇంజేడు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ ఈ ఏడాది డిసెంబర్ చివరికల్లా క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన పనులు పంట కాలువలు, పొలాలకు వెళ్లే రహదారి నిర్మాణాలు, తదితర అత్యవసర పనులను గుర్తించి గ్రామసభ తీర్మాణాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీవో రవి ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ బాబు, గ్రామ సర్పంచ్ జైనాభీ, ఉప సర్పంచ్ మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం..

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : శాంతి, అహింస పద్ధతులను ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీడీపీ మండల కోఆర్డినేటర్ కోటపాడు శివరాం రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి ఆయన ఆధ్వర్యంలో పూల మాలలు వేసి జయంతిని జరుపుకున్నారు. చంద్రశేఖర్ రెడ్డి, పెద్ద నాగన్న, తోట శివారెడ్డి, సురేష్, నారాయణ రెడ్డి, టైలర్ రాముడు, నాగార్జున రెడ్డి, డిష్ గోపాల్, ఉలవల ప్రసాద్, దస్తగిరి, కేశవరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రవి, సుబ్బారెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: మండలంలోని తరిగొప్పుల గ్రామంలో గ్రామ సచివాలయం నందు సర్పంచ్ అంజనమ్మ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ కోఆర్డినేటర్ గిరీశ్వర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు మందడి దొరబాబు రెడ్డి అన్నారు. ఈవో పీఆర్డి మధుమోహన్ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి శాంతయ్య, సచివాలయ ఏఎన్ఎం మహేశ్వరి, ప్రభావతి, డిజిటల్ అసిస్టెంట్ సునీల్, జయరాముడు, బాబు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు..

విశాలాంధ్ర – నంద్యాల : మొదటి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గుడిపాటిగడ్డ వీధిలో గత నెల 30న మృతుడు బాలిశెట్టి సాయి మనోహర్‌ని హత్య చేసిన బలిజ దుర్గా ప్రసాద్‌ను బెధవారం అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. నిందితుని భార్యతో మృతుడికి అక్రమ సంబంధము ఉందని, అతన్ని చంపాలనే ఉద్దేశ్యముతో గత నెల 30న రాత్రి సుమారు 2:30 గంటలప్పుడు నిందితుడు ఇంటి టెర్రస్ పై మృతుడు, నిందితుని భార్య మాట్లాడుకుంటూ ఉండగా, వారిద్దరిని చూసిన నిందితుడు దుర్గా ప్రసాద్, సాయి మనోహర్‌తో గొడవ పడ్డాడు. దీంతో అతను తన కత్తితో దాడి చేయగా తనకి కలిగిన రక్తగాయాల వల్ల మృతుడు సాయి మనోహర్ ఆసుపత్రికి వెళ్ళేలోగా మృతి చెందాడు. నంద్యాల టౌన్ చెరువుకట్ట వద్ద నిందితున్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తి స్వాదీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసును నంద్యాల డీఎస్పీ యుగంధర్ బాబు ఆద్వర్యములో త్వరితగతిన ఛేదించిన పట్టణ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ప్రత్యేకంగా అభినందించారు.

మంత్రి చొరవతో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర–అవుకు: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చొరవతో మండలంలోని సంఘపట్నం గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు టీడీపీ అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి తెలిపారు. బుధవారం సంఘపట్నం గ్రామంలో గుడిసె సుంకమ్మ, గుడిసె వెంకటేశ్వర్లు కుటుంబానికి ఇంచార్జి పశు వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మానందరెడ్డితో కలిసి ఉగ్రసేనారెడ్డి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఉగ్రసేనారెడ్డి మాట్లాడుతూ ఆగష్టు 19న సంఘపట్నం గ్రామంలో కొండ ప్రాంతాల్లో గుడిసే వెంకటేశ్వర్లు, గుడిసే సుంకమ్మలకు చెందిన 44 గొర్రెలు పిడుగుపాటుకు మృతి చెందాయని తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి బాధిత కుటుంబానికి రూ.326,784 ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి చెక్కును అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు మంత్రి జనార్దన్ రెడ్డి, జిల్లా పశువైద్యాధికారి గోవిందు నాయక్, సహాయ సంచాలకులు మారుతి సకారం, ఉగ్రసేనారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రాజేష్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర – నంద్యాల : ఎస్టీయూ నంద్యాల జిల్లా కార్యాలయంలో గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతుల వేడుకలను ఘనంగా నిర్వహించడ మైంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డి.మౌలాలి మాట్లాడుతూ మహోన్నత విలువలు కలిగిన నాయకుల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఈవీ గోపాల కృష్ణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చేసిన సేవలు మరువలేనివన్నారు. రాష్ట్ర మాజీ సహాధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్, రాష్ట్ర మాజీ ఉపాధ్య క్షులు యు.సుబ్బరాయుడు మాట్లాడుతూ వీరు అనుస రించిన ఆశయాలు పాటించిన విలువలు నేటి సమా జానికి చాలా అవసరమని తెలియజేశారు. రాష్ట్ర వెబ్సైట్ కన్వీనర్ జి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ దేశ స్వాతం త్రం కోసం పోరాడిన మహనీయుల జీవితాలు మనం దరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా కార్యాలయం ఇన్చార్జి ఎల్ సుబ్బయ్య, ప్రధానోపాధ్యాయులు గంగుల శ్రీనివాస రెడ్డి, ఎంసీ తిరుపతయ్య, వెంకటరమణ, సుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సంపాదించిన మహోన్నతుడు గాంధీ

విశాలాంధ్ర – నంద్యాల: అహిం సా మార్గాన్ని అవలం బించి దేశా నికి స్వాతంత్రాన్ని సముపార్జించిన మహో న్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ ఇషాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, డీఆర్ఓ ఎ.పద్మజ, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు తదితరులు పట్టణం గాంధీ చౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పౌరులందరూ స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వాములై స్వచ్ఛ పట్టణాలు, గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఆలయం

దేవుడి మాన్యం ఉన్నా ధూప, దీప నైవేద్యాలు కరువు..

విశాలాంధ్ర –గడివేముల: మండలంలోని బూజునూరు గ్రామ పంచాయతీ మజార గ్రామమైన గ్రంధి వేములలో 1941లో నిర్మించిన శివాలయాన్ని పట్టించుకునే నాథుడు లేక గ్రామంలోని దేవాలయాలు శిథిలావస్థకు చేరింది. ఈ ఆలయానికి మాన్యం భూమి 25 ఎకరాలు పైనే ఉంది. పూజారులు అనుభవంలో ఉన్నా కనీసం దీపం వెలిగించడం లేదని గ్రామ టీడీపీ నాయకుడు రామ్మోహన్ రెడ్డి, పంట రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ గత 15 ఏళ్ల నుండి స్వామివారికి ధూప దీప నైవేద్యం పెట్టేవారు కరువయ్యారని, స్వామి వారి మన్యం భూములను అనుభవిస్తూ పూజారులు కనీసం పూజలు చేయడం లేదన్నారు. ఆలయం శిథిలావస్థకు చేరిందని, వర్షాకాలం నీరు లీక్ అవుతుందని, గతంలో దేవాదాయ శాఖలో కలపడానికి నిర్ణయించి గ్రామ పెద్దలు నాయకులు పూజారుల జీవనానికి ఐదు ఎకరాలు తీసి 20 ఎకరాలు కౌలుకు ఇచ్చి వాటితో ఆలయాన్ని నిర్మించాలని అనుకున్న గ్రామంలోని కొందరి స్వార్థపరుల జోక్యంతో వాయిదా పడుతూ వస్తుందన్నారు. ప్రత్యేక చొరచూపాలని ప్రస్తుత ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి విన్నవించగా దేవాదాయ శాఖకు సిఫార్సు చేశారన్నారు. సమస్య మళ్లీ మొదటికి వచ్చి కొంతమంది అభివృద్ధి జరగకుండా ఆలయాన్ని నిర్మించకుండా అడ్డుకుంటున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దీనిపై దేవదాయ శాఖ శిథిలావస్థకు చేరుకున్న ఆలయాన్ని నిర్మించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. దేవుని మాన్యాన్ని అనుభవిస్తూ మళ్ళీ పెసరవాయి గ్రామంలో ఇక్కడి పూజారులు అక్కడ ఇంకో ఆలయంలో పౌరోహిత్యం చేస్తూ దాదాపు 30 ఎకరాల పొలాన్ని అనుభవంలో ఉన్నారని గ్రామ

పెద్దలు తెలిపారు. దేవుడి పేరుతో చేస్తున్న తప్పులకు జవాబు చెప్పుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గతంలో అడ్డుకున్న కొంతమంది నాయకులు మళ్ళీ పాత పాట పాడుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో వారి ఆటలు సాగ నియబోమని ఆలయాన్ని పునర్నిర్మించి తీరుతామని దేవాదాయ శాఖలో కలిపెదాక వదిలి పెట్టేది లేదని దేవుడి సోమ్ము తింటూ దేవాలయాలకు కనీసం దీపారాధన చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 3, అక్టోబరు 2024

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

వామపక్ష ప్రజా సంఘాలు, రైతు సంఘాలు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, సీఐటీయూ జిల్లాకార్యదర్శి ఎం అంజిబాబు,చేనేత వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె రామాంజనేయులు, ఏఐయూటీసీ నాయకులు నాగన్నలు డిమాండ్ చేశారు. బుధ వారం కేంద్ర కార్మిక సంఘాలు వామపక్ష ప్రజా సంఘాలు రైతు సంఘాల రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూల్ ధర్నా చౌక్ దగ్గర కార్మికసంఘాలు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.అజయ్ బాబు సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ అధ్యక్షులుగా వ్యవహించారు. ఈ కార్యనకమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దన్నారు. ఒకపక్క విశాఖ ఉక్కును"స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్"కు అప్పచెప్పుతాను అని చెప్పుతూనే కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసే ప్రయత్నాలు కొనసాగి స్తుందని విమర్శించారు. 2500 మంది ఉద్యోగులను వీ.ఆర్.ఎస్. ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేశారని గత రెండు మూడు రోజులుగా 5000 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొని ప్రభుత్వ రంగంలోనే నడిపేందుకు తగిన కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయ కులు డి.శ్రీనివాసరావు, రామకృష్ణ, శ్రీనివాసులు సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు ఎస్ కృష్ణయ్య, చంద్రశేఖర్, వెంకటేష్, టి. రామాంజనేయులు , రెహమాన్, రేణుక, సాయిబాబా, సుధాకరప్ప, నరసింహులు , ప్రభాకర్, అబ్దుల్, దేశాయ్, యేసు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలను నిరాశపరచిన సీఎం పర్యటన

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సీ.ఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన ప్రజలను తీవ్రంగా నిరాశ పరిచిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. బుధవారం సీ.ఆర్. భవన్ నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1వ తేదీ నాడు సీ.ఎం.చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేయడానికి జిల్లాలో పుచ్చకాయలమాడ గ్రామంలో పర్యటించాడన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధికి పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తాడని జిల్లాలో ఉన్న సమస్యల పరిష్కారానికి కేటాయింపులు చేస్తాడని ఎంతో ఆశించారన్నారు.ఆ ఆశలు నిరాశలు అయ్యాయని,ఆయన పర్యటన పెన్షన్లు పంపిణీకే పరిమితం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలతోపాటు, వెనుకబడిన జిల్లా అభివృద్ధికి చంద్రబాబు,లోకేష్ అనేక హామీలు ఇవ్వడం జరిగిందని,జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, గుండ్రేవుల రిజర్వాయర్,ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తామని,జిల్లాలో హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 106 చెరువులు కు నీరు నింపుతామని,వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం కృషి చేస్తామని,ఆలూరు ప్రాంతంలో జింకల పార్క్ ఏర్పాటు చేస్తామని, పత్తికొండ ప్రాంతంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చా రన్నారు. జిల్లా పర్యటన సందర్భంగా వాటికి నిధులు కేటాయిం పులు చేస్తాడని జిల్లా ప్రజల ఆశపడ్డారని వాటి గురించి మాట్లాడకుండా సీఎం చంద్రబాబు జిల్లాకు మొండిచేయి చూపాడని అన్నారు.కూటమి ప్రభుత్వం జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, నూతన పరిశ్రమల ఏర్పాటుకు నిధులు కేటాయించ కుండా నిర్లక్ష్యం చేస్తే జిల్లా మరింత వెనుకబడిపోతుందని పశ్చిమ ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితితులు నెలకొన్నాయని జిల్లా అభివృద్ధి నిర్లక్ష్యం చేస్తే ప్రజలు క్షమించరని తక్షణమే జిల్లాకు నిధులు కేటాయింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తులో సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, మహేష్, ఏ ఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శ్రీరాములు గౌడ్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మద్యం పాలసీని విరమించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీని తక్షణమే విరమించుకోవాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రావణిరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివా సులు డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు నాగేంద్రమ్మ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నుండి అమల్లోకి వచ్చే నూతన మద్యం పాలసీని ప్రవేశ పెట్టేందుకు సిద్ధమైందని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో ప్రభుత్వం ఆమోదించిన షాపులు 2,900 కాగా, ప్రస్తుతం ప్రభుత్వం విచ్చలవిడిగా లైసెన్స్ విధానంతో ప్రైవేటు వ్యక్తులకు నిర్వహణను అప్పజెప్పడం జరుగుతుందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో ఉండే పేదల ఆదాయానికి గండి కొట్టడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అమ్మిన మద్యం బ్రాండ్ల వలన దాదాపు 30 వేల మంది చనిపోయారని, ఓవైపు గత ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వం ప్రచారం చేసి,ప్రస్తుతం ప్రవేశపెడుతున్న మద్యం పాలసీ ప్రజల ప్రాణాలు తీయదా ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళల అభిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా చేశారని విమర్శించారు. వివిధ రాష్ట్రాల్లో మద్యం షాపులు తక్కువ గంటలకే పరిమితం చేస్తే, మన రాష్ట్రంలో మద్యం షాపుల వేళలు పెంచడంలో మతలబు ఏమిటన్నారు. గుడి,బడి,బస్టాండ్ లు తదితర ప్రాంతాలకు దగ్గర ఉన్న మద్యం షాపులను రద్దు చేయాలన్నారు. తాగుడు కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల మహిళలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. గతంలో మాదిరిగానే షాపులు ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.షాబీర్ భాష, సీపీఐ నగర సహాయ కార్యదర్శి మహేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏపీ ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు మద్దతు తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాల్లు పావని, విజయ, శైలజ, కోటమ్మ, సులోచనమ్మ ఆదిలక్ష్మి, మల్లేశ్వరి, సుశీలమ్మ, శారదమ్మ, ఆశ బేగం,సోఫియా, మునెమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, నగర నాయకులు అశోక్, అభి, ఏఐవైఎఫ్ నాయకులు చంటి, సురేంద్ర, సీపీఐ నాయకులు కుమార్ రాజా, రామాంజనేయులు, సత్యం, మాణిక్యం పాల్గొన్నారు.

పత్తికొండలో..

కోడుమూరులో

ఆదోనిలో..

చేనేత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి మాధవస్వామి

విశాలాంధ్ర : కోడుమూరు : రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద పరిశ్రమగా వున్న చేనేత రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని, అలాగే చేనేత రంగ కార్మికుల సమస్యలన్నిం టినీ పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగుడే మాధవస్వామి కోరారు. గాంధీ జయంతిని పురస్కరిం చుకొని బుధవారం పట్టణంలోని స్థానిక మహాత్మాగాంధీ విగ్రహంనకు చరిత కార్మికులతో కలిసి చేనేత దారపులడీల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుగుడే మాధవస్వామి మాట్లాడుతూ చేనేత కార్మికులు రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో ఉన్నారని చెప్పారు. చేనేత కార్మికులకు పవర్ లూమ్ తలనొప్పిగా మారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు తయారుచేసిన చీరలకు గిట్టు బాటు ధరలేక ఆకలితో అలమ టిస్తున్నారని, గత ప్రభుత్వంలో నేతన్న నేస్తం ద్వారా అకౌంటు లో పడుతున్న 24వేలు పథకం నిలుపుదల చేశారని విమర్శిం చారు. తక్షణమే నేస్తం పథకం అమలు చేస్తూ 36వేలకు పెంచి, అద్దె మగ్గాలతో పాటు సొంతమగ్గాలకు,ఉపవృత్తుల కార్మికులకు పథకం అమలు చేయాలన్నారు.కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా, అధ్యక్షులు నరసింహులు,కార్యవర్గ సభ్యులు ఎస్ నాగరాజు,కే శ్రీరాములు,ఏ విజయ్, బి మధు,ఎస్ కోనప్ప,ఏ నర్సప్ప, ఎం లోకనాథ్,సూర్యనారాయణ,బి రామకృష్ణ,బి మధు,ఏ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అహింసనే ఆయుధంగా స్వాతంత్రం సాధించిన మహనీయుడు గాంధీజీ

రాష్ట్ర పరిశ్రమల మంత్రి టి.జి.భరత్

విశాలాంధ్ర, బ్యూరో కర్నూలు : అహింసనే ఆయుధంగా మలుచుకుని స్వాతంత్రం సంపాదించిన మహనీయుడు మహాత్మ గాంధీజీ అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ కొనియాడారు. బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహానికి మంత్రి టిజి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తదితరులు పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను సాధించాలని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందన్నారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడని అందుకు ప్రజలు వారిని మహాత్ముడని, జాతిపిత అని గౌరవించడం జరుగుతుం దన్నారు. అనంతరం మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంట్ కెఎం.రాజశేఖర్ ఆధ్వర్యంలో మాంటిస్సోరి విద్యార్థులు మహాత్మా గాంధీజీ వేషధారణలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో నగర మేయర్ బివై.రామయ్య, ఇంఛార్జి డిఆర్ఓ చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, 17వ వార్డు కార్పొరేటర్ పద్మాలత, మాంటిస్సోరి స్కూల్ ఎండి కె.రాజశేఖర్, కెవి.సుబ్బారెడ్డి విద్యాసంస్థలు అధినేత కెవి.సుబ్బారెడ్డి, రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వై.రామేశ్వర్ రెడ్డి, వి.సుమంత్ చౌదరి, మల్లికార్జున, సెక్రెటరీ పి.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ పర్వీన్ జబీనా, జేమ్స్, ఈశ్వరరావు, సుంకులమ్మ పాల్గొన్నారు.

పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'జాతిపిత' మహాత్మాగాంధీ అడుగుజాడలలో ప్రతీ ఒక్కరు నడవాలని హితవు పలికారు. కార్యక్రమములో ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వార్డు సభ్యులు, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు మారేష్, టీడీపీ నాయకులు ఈశ్వర్, నాగన్న, యుగంధర్, జనసేన నాయకులు ప్రసాద్, వినోద్, విష్ణు,కళ్యాణ్ కుమార్, సునీల్, వీరేష్, చిన్న సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మా గాంధీజీ మార్గం ఆచరణీయం

-మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అహింసే ఆయుధంగా స్వాతంత్ర పోరాటం చేసిన మహాత్మా గాంధీ మార్గం ప్రతి ఒక్కరూ ఆచరించ దగినదని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు.బుధవారం మౌర్య ఇన్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రచయిత, సినీ దర్శకుడు మోటకట్ల సుబ్బారెడ్డి రచించిన "మహాత్మా గాంధీ మళ్ళీ పుడితే" అనే నాటక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అహింస ఆయుధంగా ప్రపంచంలో ఎవరు పోరాటాలు చేయలేదని ఒక గాంధీ మహాత్ముడు మాత్రమే అని కొనియాడారుజ గాంధీజీ సిద్ధాంతాలను ఇప్పటి తరం వారు ఆచరించే విధంగా ప్రచారం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో రచయిత మోటకట్ల, సుబ్బారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ మురళీధర్ గౌడ్, టీజీవి ట్రేడ్ యూనియన్ నాయకులు బాలయ్య, శేషగిరి శెట్టి, పాల్ రాజు, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీనే మనకు స్ఫూర్తి : ఎస్పీ

విశాలాంధ్ర - కర్నూలు క్రైమ్ : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరం కితమవుదామని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎఆర్ పోలీసు విభాగంలో మహాత్మ గాంధీ, భారతీ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. జాతిపిత మహాత్మగాంధీ, ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటా లకు పూలమాలలు వేసి ఎస్పీ నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీ అనుసరించిన అహింసా వాదం, ఆలోచనలు, సిద్ధాంతాలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, శేషయ్య, ఆర్ ఐలు నారాయణ, సోమశేఖర్ నాయక్, జావేద్, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జాతిపిత అడుగుజాడల్లో నడుద్దాం

విశాలాంధ్ర, ఆస్పరి : స్థానిక గాంధీ పార్క్లో సర్పంచ్ మూలింటి రాధమ్మ, అలాగే టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, బీజేపీ తాలూకా ఇంఛార్జి వెంకట రాముడు, జనసేన మండల కన్వీనర్ అరవింద్, టీడీపీ యువ నాయకులు సతీష్ కుమార్ల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి

మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు నివాళి

విశాలాంధ్ర-ఆలూరు : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 1 లో ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం ఎస్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు మాట్లాడుతూ మహాత్మ గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, ఆలోచనలను సంస్కరలణ అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్టియు నాయకులు గిరయ్య, రామకృష్ణారెడ్డి, ఉరుకుంద, ఈరన్న, రవిశంకర్, నాగరాజు, గుండప్ప, మురళీధర్, సుధాకర్, కాలప్ప, రామకృష్ణ నాగరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోనెగండ్ల మండలంలో

విశాలాంధ్ర-గోనెగండ్ల:- మండలంలో పలు గ్రామాలలో 'జాతి పిత' మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక స్వచ్ఛ భారత్ షెడ్ దగ్గరలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఈవోఆర్డి నాగేష్, పంచాయతీ కార్యదర్శి టి. సతీష్ కుమార్,సర్పంచ్ పూజారి హైమవతి, అడ్వకేట్ చంద్రశేఖర్, టీడీపీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, మాజీ కో, ఆప్షన్ సభ్యులు టీకే బందేనావజ్, ఉప సర్పంచ్ రాంపురం ఖాసిం, వార్డు సభ్యులు అక్బర్, ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమములో ఇన్చార్జి ఏపీఎం ముక్కన్న, ఫీల్డ్ ఆఫీసర్ పేటసలాం,విఓఏలు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ మల్లాంగ్,సుభాన్, అనిల్ కుమార్,మేకానిక్ మల్లాంగ్, పంచాయతీ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా జైలులో..



విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా జైలులో మహాత్మా గాంధీ పుట్టిన రోజు అక్టోబర్ 2 న గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ది , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి , సూపరింటెండెంట్, కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్ సి.ప్రభాకర రెడ్డి , హెూం గార్డ్ కమాండెంట్ మహేష్ కుమార్, జిల్లా జైలు ఇంచార్జి సూపరింటెండెంట్ డి.నరసింహా రెడ్డి , జిల్లా జైలు జైలర్ జి.యర్కి నాయుడు , డిప్యూటీ జైలర్ పి.అనిల్ కుమార్ రెడ్డి , ఖైదీలు అందరు పాల్గొని గాంధీ గారికి పూలమాలను వేశారు. అక్కడున్న ఖైదీలకు గాంధీ బాల్యంను, గాంధీజీ నడిపిన ముఖ్యమైన పోరాటాలు, కొన్ని సూక్తులు, ముఖ్యమైన సందేశాలను గురించి తెలియజేసారు. అనంతరము పండ్లు పంచిపెట్టారు. అక్కడ ఉన్న ఖైదీలకు ఆటల పోటీలు కూడా నిర్వహించారు. అందులో గెలిచిన వారికి బహుమతులు అందజేసారు.

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మహాత్మాగాంధీ



విశాలాంధ్ర,.. జిల్లా పరిషత్ కర్నూల్ : బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుండి భారతదేశానికి అహింస మార్గంలో జైలు జీవితం అనుభవించి మహాత్మా గాంధీ మొద లగు దేశ నాయకులు స్వాతంత్ర్యం సంపాదించి పెడితే నేటి ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశ సంపద అయిన ప్రభుత్వ ఆస్తులను నల్ల కుబేరులకు ప్రైవేట్పరం చేస్తున్నాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, కర్నూలు జిల్లా కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి అంబటి రామకృష్ణ యాదవ్ అభిప్రాయపడ్డారు. మహాత్మాగాంధీ గారి 155 జయంతి లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ శాంతి ప్రేమ సోదర భావంతో బ్రిటీష్ వారికి వణుకు పుట్టించి దేశానికి స్వాతంత్రం సాధించారని గుర్తు చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళీకృష్ణ బిజెపిని రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎదిరించి పోరాడగలిగే శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలన్నీ బిజెపి భజన చేస్తున్నాయని విమర్శించారు.

ఎస్టియు కార్యాలయంలో ..

విశాలాంధ్ర ఎమ్మిగనూరు : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఎమ్మిగనూరు తాలూకా కార్యాలయంలో శ్రీ అడివన్న అధ్యక్షతన మహాత్మాగాంధీ జయంతిని జరుపుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహోన్నత విలువలు కలిగిన నాయకుల అడుగుజాడల్లో మనం కూడా నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గాంధీజీ సత్యం అహింస అను ఆయుధాలతో పోరాడారని, స్వరాజ్య స్థాపనలో అభివృద్ధి కోసం జై జవాన్ జై కిసాన్ అంటూ శాస్త్రి చేసిన సేవలు అనిర్వచనీయమైనవని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్టియు నాయకులు బాబయ్య, ప్రసన్నరాజు, యల్లప్ప, చంద్రశేఖర్, సురేష్, శేఖర్, నాగభూషణం, నాగరాజు, రామచంద్ర, వెంకటరాముడు, సిద్ధ లింగమూర్తి, ఎర్రిస్వామి, భాగ్యరాజు, ఉరుకుంద చారి, షాకిర్, ప్రధానోపాధ్యాయులు మల్లప్ప పాల్గొన్నారు

జీజీహెచ్‌లో..

విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పరిపాలన విభాగం కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహానికి జిజిహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం స్వాతంత్రం తీసుకు వచ్చిన వారిలో ప్రధముడు గాంధీజీ అని అన్నారు. కార్యక్రమానికి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్.శివ బాల నగాంజన్ నర్సింగ్ సూపరిండెంట్ సావిత్రిబాయి పాల్గొన్నారు.

పత్తికొండలో..

పత్తికొండలో..

జిల్లా పరిషత్‌లో

తుగ్గలిలో..

బెళగల్‌లో..

విశాలాంధ-పత్తికొండ: నాలుగు స్తంభాల కూడలిలో గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి సురేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు చిత్రాల శేఖర్, ఈర్లదిన్నె రమేష్ బాబు, మేజర్ గ్రామపంచా యతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము దీపిక, గౌరవ సలహాదారులు నాగరత్నమ్మ, పోలీస్ స్టేషన్ ఆవరణంలో అర్బన్ సీఐ జయన్న, బార్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, శాంతి టాలెంట్ పాఠశా లలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్య నారాయణ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

నేటి యువతకు ఆదర్శప్రాయం

విశాలాంధ్ర - బళ్ళారి చౌరస్తా : జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జీవితాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని గాయత్రి ఎస్టేట్లోని క్లినిక్లో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఆయన నివాళులర్పించారు. ల్లశంకర్ శర్మ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలా పుట్టినరోజు మనకు ఎంతో పవిత్రమైన దినమని తెలిపారు. మహాత్మా గాంధీ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు.

24 గంటల్లోనే ముఖ్యమంత్రి హామీ అమలు

విశాలాంధ్ర. బ్యూరో. కర్నూలు...: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిల బెట్టుకున్నారు.. ముఖ్యమంత్రి మంగళవారం పుచ్చకాయలమడ గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకున్నారు.. తలారి గంగమ్మ ఇంటికి వెళ్లిన సందర్భంగా తన చిన్న కుమారుడు అశోక్ పదో తరగతి చదివి అద్దె ఆటో నడుపుతున్నాడని, ఎలక్ట్రికల్ ఆటో కావాలని గంగమ్మ ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి స్పందించి రేపే ఎలక్ట్రికల్ ఆటో అందచేయాలని కలెక్టర్ పి. రంజిత్ బాషను ఆదేశించారు. అదే గ్రామానికి చెందిన కవిత తన భర్త రాముడుకి కర్నూలు నగరంలోని అమీలియో ఆసుపత్రిలో నరాల వ్యాధికి సంబంధించి ఆపరేషన్ చేస్తున్నారని ఆర్థికంగా సాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.. వెంటనే ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కవిత భర్త వైద్య సేవల నిమిత్తం లక్ష రూపాయల చెక్కును ఇవ్వాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ పి.రంజిత్ . బాష, పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు బుధవారం కలెక్టరేట్ లో అశోక్ కుమార్ కు రూ.3.8 లక్షల విలువ కలిగిన ఎలక్ట్రికల్ ఆటోను, కవితకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ కవిత ముఖ్యమంత్రికి కలెక్టర్, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. తన జీవితంలో చాలా మంది నేతలను చూశానని.. కానీ చంద్రబాబు లాంటి నేతను ఎప్పుడు చూడలేదని ఆయన రుణం తీర్చుకోలేమని.. ఆనందం వ్యక్తం చేశారు. కుమార్‌కి ఇచ్చిన పియోగియో అపే కంపెనీ కి చెందిన ఎలక్ట్రిక్ ఆటోలో కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ బాబు లు ప్రయాణం చేసి, ఆటో డ్రైవర్ అశోక్ కుమార్‌కి బోనీ రూపంలో డబ్బును అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎపుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే శ్యాం బాబు లబ్ధిదారులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో డిఆర్ఓ చిరంజీవి, కర్నూల్ ఆర్డీవో శేషి రెడ్డి, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, పుచ్చకాయలమాడ గ్రామ పెద్ద సాంబ శివారెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ వారు ఉపాధ్యాయ అర్హత పరీక్షను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని పరీక్షలు రేపటినుండి 21- 10- 2024 వరకు నిర్వహించబడును పరీక్షలు మొదటి సెక్షన్ ఉదయం 9:30 గంటల నుండి 12 గంటల వరకు, రెండవ సెక్షన్ మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సామ్యూల్ బుధవారం తెలిపారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరవలెను కర్నూలు జిల్లాలో ఆరు సెంటర్లను ఎంపిక చేయగా ఇందులో ఆదోని, ఎమ్మిగనూరులో ఒక సెంటరు మిగిలిన నాలుగు కర్నూలు పట్టణంలో ఏర్పాటు చేశామని మొత్తం ఆరు సెంట్రల్ నందు 40.660 మంది అభ్యర్థుల పరీక్షకు హాజరవుతున్నట్లు చెప్పారు

హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరు

విశాలాంధ్ర తుగ్గలి: మండల పరిధిలోని రాతన చెరువుకు బుధవారం హంద్రీనీవా ద్వారా నీటిని మళ్లించారు. హంద్రీనీవా జలాలు రాతన చెరువుకు చేరడంతో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, కృష్ణమూర్తి చౌదరి గ్రామ టిడిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో హంద్రీనీవా జలాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి మాట్లాడుతూ పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు చొరవతో హంద్రీనీవా జలాలు తుగ్గలి మండలంలోకి అడుగు పెట్టాయని ఆయన అన్నారు. త్వరలోనే మండలంలోని గల చెరువులన్నీ జలకళను సంతరించుకుంటాయని ఆయన తెలియజేశారు.

రక్తదానం గొప్పది : సీఐ మస్తాన్ వలి

విశాలాంధ్ర, ఆస్పరి : అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని సీఐ మస్తాన్ వలి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో జనసేవా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సీఐ మస్తాన్ వలి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జన సేవా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు విరుపాక్షి స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉదయపు నడక, యోగా వంటివి చేస్తూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. 40 మంది రక్తదానం చేసిన యువకులకు ప్రశంస పత్రాలను అందజేశారు. సీఐతో పాటు సంస్థ నిర్వాహకులను, సభ్యులను శాలువా పూలమాలలతో సత్కరించారు.

గాంధీ కలలను సాకారం చేద్దాం

విశాలాంధ్ర, హెూళగుంద: మండలంలోని ఎల్లార్తిలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ, దేశ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ కురువ చాముండేశ్వరి గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ కురువ చాముండేశ్వరి మాట్లాడుతూ గాంధీ కన్న కల లను సహకారం చేయాలని కోరారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 3, అక్టోబరు 2024

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం..

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. బుధవారం అవుట్ డోర్ స్టేడియంలో స్కేటింగ్ రింక్ వద్ద జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలను కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కాగా జిల్లాస్థాయి స్కేటింగ్‌లో గెలుపొందిన విజేతలు, వచ్చే నెల 6 నుండి 10 వరకు కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి. సునీల్ కుమార్, కోశాధికారి అబు బాకర్, జిల్లా స్కేటింగ్ సంఘం కార్యవర్గ సభ్యుడు కాకని సత్యం, సంయుక్త కార్యదర్శి అన్నం పునీత చౌదరి, షాహీన్ భాను, పాండు, రంగప్రసాద్, అవినాష్ శెట్టి, రోలర్ స్కేటింగ్ రాష్ట్ర పరిశీలకులు బి.ఆంజనేయులు పర్యవేక్షకులు, కె.రాజశేఖర్, పునీత్ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మిదుతూరు: గ్రామీణ ప్రాంతాల్లో అల్లర్లు సృష్టిస్తూ శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు . బుధవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు సబ్ డివిజన్ నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మిడుతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పీరు సాహెబ్ పేట గ్రామంలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు , మహిళలపై జరిగే నేరాలు తదితర వాటిపై క్యూ ఆర్‌టి, టీం సహాయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ప్రస్తుతం సైబర్ నేరాలు మహిళలపై చిన్న పిల్లలపై నేరాలు జరుగుచున్న క్రమంలో వాటి భారిన పడకుండా ఉండేందుకు సలహాలు సూచనలు గ్రామస్తులకు తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కుకుంటే వెంటనే 1930కి సమా చారం అందిస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు.

'స్వచ్ఛత' ప్రతి ఒక్కరి బాధ్యత

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల 'స్వచ్ఛత' ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు.బుధవారం గార్గేయపురం డంపింగ్ యార్డు వద్ద ఎమ్.ఆర్.ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ)యూనిట్ కు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పీ రంజిత్ బాషా తో కలిసి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల 'స్వచ్ఛత' ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలని మంత్రి అన్నారు.

గత నెల 17వ తేదీ నుండి స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు చేపట్టిన నగరపాలక సంస్థ చివరి రోజు గాంధీ జయంతి నాడు'స్వచ్ఛ భారత్ దివస్ -2024' కార్యక్రమాన్ని ఘనంగా జరిపామని. రూ.9.88 కోట్లతో స్వచ్ఛ్ భారత్ మిషన్ 2.0, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో ఎం.ఆర్.ఎఫ్. ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. 5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్లాంట్ రానున్న ఆరు నెలల్లో పూర్తి కానుంది. వీటి వల్ల ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేయడం, పొడి చెత్తతో ఎరువును తయారు చేయడం, ఇతర జడ వ్యర్థాలతో భవన, రహదారుల నిర్మాణాలకు ఉపయోగించడం వంటివి చేయవచ్చునని మంత్రి అన్నారు. అక్టోబర్ 2 అనగానే కర్నూలుకు వరద వచ్చిన సంగతి గుర్తుకు వస్తుందని, దానిని గుర్తు చేసుకుంటే ప్రకృతి విపత్తులు ఎంత భయంకరంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చన్నారు. అందుకే పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రానున్న రోజుల్లో గార్గేపురం డంప్ యార్డు పరిసరాల ప్రజలు ఎలాంటి వ్యాధుల బారినపడకుండా మంచి వాతావరణం నివాసాలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. వచ్చే ఏప్రిల్‌లో ఎంఆర్‌ఎఫ్ ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ గాంధీ జయంతి రోజును పురస్కరించుకొని గార్గేయపురం డంపు యార్డులో తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి రీసైకిలింగ్ చేయ డానికి సాయి పావని కన్సల్టేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా ఎమ్.ఆర్.ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) యూనిట్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకున్నామన్నారు. పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి హాని కలవకుండా ఉండుట కొరకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎంపీ అన్నారు. ఈ యూనిట్ నుండి వచ్చే బైక్ ప్రొడక్ట్స్ కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను చేపట్టాయి అని ఎంపీ అన్నారు.

కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ ఈ రోజు గాంధి జయంతి సందర్భంగా మనం గత 15 రోజులగ స్వచ్ఛతా హి సేవా,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకున్నామని, మొదటి రోజు న జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు మానవహారము కార్యక్రమాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు, జిల్లాలో ప్రతి గ్రామంలోని మురుగు కాలువలను శుభ్రం చేయడం సాలిడ్ వేస్ట్ ను తొలగించడం వంటి కార్యక్రమాలు అన్ని గ్రామా పంచాయితీ లలో గత 15 రోజుల నుంచి నిర్వహించడం జరిగిందని, దాదాపు 5 000 ఈవెంట్స్ ను పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖలు స్వచ్ఛంద సంస్థల వారు ప్రజల సహకారంతో నిర్వహించుకున్నాం అని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 9.88 కోట్ల రూపాయల వ్యయంతో ఎమ్.ఆర్.ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) యూనిట్‌కు శంకుస్థాపన నిర్వహించుకుంటున్నామన్నారు. చెత్తాచెదారులను సెగ్రిగేట్ చేసి అందులో నుండి వచ్చే పదార్థాలతో బై ప్రొడక్ట్స్ తయారు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ వ్యక్తిగతంగా సామాజికంగా పరిశుభ్రతను పాటించినప్పుడే మనం విజయాలు సాధించగలుగుతామని పేర్కొన్నారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా వారి ఆశయాలకు అనుగుణంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు. డంప్ యార్డు నందు దాదాపు 10 కోట్ల రూపాయల వ్యయముతో యం ఆర్ ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటి) యూనిట్ కొరకు భూమి పూజ కూడా నిర్వహించుకున్నామన్నారు.

కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాటాడుతూ తడి పొడి చెత్తను వేరుచేసి మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ యూనిట్ ద్వారా వేరు చేయడం జరుగుతుందని.తద్వారా వచ్చిన వేస్టేజ్‌ని కూడా పొలాల్లో ఎరువుగా వినియోగించుకోవచ్చునని అన్నారు.

మేయర్ మాట్లాడుతూ 15 రోజులుగా పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఎంఆర్‌ఎఫ్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దీనిని గాంధీ జయంతి నాడు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు.

కమిషనర్ మాట్లాడుతూ మనుషులు కలిసి ఉంటే బలం, ప్రగతి సాకారం అవుతుందని, అదే వ్యర్థాలు కలిసి ఉంటే చాలా ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ శేషిరెడ్డి, తహసిల్దార్ రమేష్ బాబు, డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు ఎం.విక్రసింహా రెడ్డి, పరమేష్, రమణమ్మ, జకియా అన్సారీ, ఆరోగ్యధికారి డా.వి. విశ్వేశ్వర రెడ్డి, ఎస్ఈ జి.రాజశేఖర్, ఎంఈ సత్యనారయణ, డిఈఈ నరేష్, ఏఈ దినేష్ పాల్గొన్నారు.

ఖైదీల సంక్షేమ దినం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా జైలులో వేడుకలు

విశాలాంధ్ర కర్నూలు వైద్యశాల : అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా యావత్ భారత దేశంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినం సందర్భంగా వేడుకలు జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ చింత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులకు ఈ జైల్లో ఖైదీలు శిక్ష అనుభవిస్తుంటారు. వారి సత్ప్రవర్తను బట్టి శిక్షకాలం కూడా తగ్గిస్తారు అన్నారు .పేరుకే జైలు కానీ ఇక్కడ ఉన్న సౌకర్యాలు చూస్తే చాలా ఆశ్చర్యం వేసింది .ముఖ్యంగా భోజన , వసతి సదుపాయాలు ,మినరల్ వాటర్ ప్లాంట్ ,మెడికల్ విభాగం అన్నియు ఉన్నాయన్నారు . వసతి సదుపాయాలు ఉండడం వలన ఖైదీలు కూడా వారిలో సత్ప్రవర్తన వచ్చి తొందరగా రిలీజ్ అవ్వాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శ్రీ కపర్తి, జిల్లా లీగల్ అడ్వైజర్ మరియు పోలీస్ కమాండెంట్ మహేష్ , జైలు సూపరిడెంట్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర -గడివేముల : మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం నాడు అన్ని శాఖలకు చెందిన అధికారులతో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామసభలో అధికారులు, నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను గుర్తించి గ్రామంలోని సమస్యలను పరిష్కారం కొరికే మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడపాలన్న ఉద్దేశంతో గ్రామస్తులు ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామంలోని సమస్యల పరిష్కారం కొలికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు మండల స్థాయి అధికారులు నాయకులు పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు. గడివేములలోని మండల టిడిపి నాయకులు దేశం సత్యనారాయణ రెడ్డి గ్రామ సర్పంచ్ రమణమ్మ ఆధ్వర్యంలో గడివేముల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను పూలమాలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ జమాల్ బాషా ఎక్స్ ఆర్మీ జమాల్ బాషా మాజి సర్పంచ్ ఎస్ఏ రఫీక్, సుదర్శన్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు బూజునూరు రామచంద్రారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణమాచారి, బత్తుల సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, వంగాల మురళీమోహన్ రెడ్డి, హర్ష కుమార్, రాజు నాయక్, గంగాధర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఓ రమణ అన్ని గ్రామాలు చెందిన నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు డీసీఎం వాహనంలో ఉన్న వస్తువులు దగ్ధం

విశాలాంధ్ర, కృష్ణగిరి : ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ గురై డీసీఎం వాహనంలో ఉన్న వస్తువులు దగ్ధమైన సంఘటన అమకతాడు టోల్ ప్లాజా దగ్గర బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు హైదరా బాదు నుండి బెంగళూరుకి ఇంటి సామాన్లు తీసుకొని వెళ్తుండగా 44 జాతీయ రహదారి నందు ఐచర్ వాహనం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ గురై దగ్ధమైందన్నారు. డీసీఎం వాహనంలో మూడు బైకులు, ఫ్రిజ్జులు, కూలర్లు, సోఫాసెట్లు, బీరువాలు విలువైన వస్తువులు ఉన్నాయన్నారు. సమాచారం మేరకు హుటాహుటిన డోన్ ఫైర్ స్టేషన్ అధికారి రంగస్వామి గౌడ్ రాజు తమ సిబ్బందితో వెళ్లి మంటలను అదుపు చేశారన్నారు అప్పటికే వస్తువులు పూర్తిగా కాలిపోయాయని వారు తెలిపారు. దగ్ధమైన వస్తువుల విలువ 8 లక్షలు నష్టమని వారు గుర్తించారు. లారీ ఓనర్ సందీప్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై మల్లికార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అవినీతి ఆర్జేడిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : కడప ఇంటర్మీడియట్ ఆర్ జె డి ఎన్.రవి నాయక్ ఇంటర్మీడియట్ కమిషనర్‌కు తెలియకుండా ఇటీవల కాలంలో 200 మంది జూనియర్, సీనియర్, అసిస్టెంట్ టైపిస్టులకి,లైబ్రరి, కాం ట్రాక్టు లెక్చరర్స్‌కు ప్రమోషన్ల బదిలీల్లో అవినీతికి కేరాఫ్‌గా మారి ఇంటర్మి డియట్ విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన్ను సస్పెండ్ చేయాలని అక్రమ బదిలీలు రద్దు చేయాలని డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మహేంద్ర నాయుడు డిమాండ్ చేశారు. బుధశారం స్థానిక బిర్లా కాంపౌండ్ డాక్టర్ బ్రహ్మారెడ్డి గారి కాన్ఫరెన్స్ హాల్ నందు డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడుతూ కోంత మంది బోర్డ్ అధికారుల అండతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టు ఉద్యోగులకు వారికి అనుకులమైన స్థలాలకు బదిలీలు చేపట్టే విషయంలో జిల్లాల వారిగా కొందరు కాంట్రాక్టు ఉద్యోగులను బినామీలుగా చేసుకోని ఒక్కొక్క వ్యక్తి దగ్గర నుండి రెండు లక్షల వరకు వసూలు చేశారని చెప్పారు.

రిడ్జ్ స్కూల్లో ఘనంగా ముగిసిన ఫుట్‌బాల్ టోర్నమెంట్ ..

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్.. స్థానిక రిడ్జ్ పాఠశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సీబీఎస్సీ క్లస్టర్ 7 ఫుట్బాల్ టోర్నమెంట్ నేడు ఘనంగా ముగిసినది . సెమీఫైనల్ ప్రారంభ వేడుకలకు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం బాబు విచ్చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు .రిడ్జ్ పాఠశాల సీఈవో జి. గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహింపబడిన ఈ ముగింపు కార్యక్రమమునకు పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో గౌరుచరితా రెడ్డి మాట్లాడుతూ క్రీడామైదానాలలో ఉండవలసిన యువత సెల్‌ఫోన్లలో ,నెట్ ప్రపంచంలో మునిగిపోతుందన్నారు. క్రీడల వల్ల శారీరక పట్టుత్వముతో పాటు మానసిక పట్టుత్వము పెరుగుతుందన్నారు. నేడు విద్యార్థులు ఆత్మహత్యలకు గురవుతున్నారంటే వారిలో మానసిక పటుత్వం లేకపోవడమే అని తెలుపుతూ క్రీడల వల్ల గొప్ప మానసిక ధైర్యం కలుగుతుందన్నారు. నేడు పురుషులతోపాటు మహిళలు కూడా అనేక రకాల క్రీడలలో రాణిస్తూ మన దేశానికి గొప్ప పేరు తీస్తున్నారన్నారు .మొన్న జరిగిన ఒలంపిక్ క్రీడల్లో మహిళలు కూడా మంచి పతకాలు సాధించారన్నారు .అనంతరం రవీంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఇంత గొప్ప ఫుట్బాల్ టోర్నమెంటును నిర్వహించుకోవడం కర్నూలు చరిత్రలో నిలిచిపోయే గొప్ప అంశమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సమన్వయకర్త సౌమ్య గోపీనాథ్, టోర్నమెంట్ కార్యదర్శి డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్ కమల్ పాల్గొన్నారు. అనంతరం విజయం సాధించిన జట్టు క్రీడాకారులకు ట్రోఫీలు, మెడల్స్ మరియు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం జరిగినది. ఫైనల్‌లో విజయం సాధించిన జట్టు వివరములు

బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు సన్మానం

విశాలాంధ్ర.సి బెళగల్ : సి.బెళగల్ గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తూ బదిలీపై వెళ్లిన నాగ రాజుకు సిబెలగల్ సర్పంచ్ పాండు రంగన్న అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన పంచాయతీ కార్యదర్శి గా సి.బెళగల్ తోపాటు పోలకల్, కంబదహాల్ గుండ్రేవుల తదితర గ్రామాలకు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన నాగరాజుకు సర్పంచ్ పాండురంగన్న అధ్యక్షతన గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది బుధవారం పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు.ఆయన బెళగల్ మండలంలో పోలకల్, కంభదహాల్, బెళగల్, సంఘాల,గుండ్రేవుల పంచాయతీలకు కార్యదర్శిగా పనిచేసి ప్రజలకు సేవలు అందించారని, ఆయన బదిలీపై ఓర్వకల్‌కు వెళ్లడం బాధాకరమని పలువురు పేర్కొన్నారు.

ఉల్లి రైతులకు గిట్టుబాటు అందేలా చూడాలి..

మార్కెట్ కార్యదర్శి జయలక్ష్మి

విశాలాంధ్ర జిల్లా పరిషత్ కర్నూల్ : కర్నూలు వ్యవసాయ మార్కెట్ కు అధిక సంఖ్యలో ఉల్లి దిగుబడులు వస్తున్నందున ఎక్కడ కూడా రైతులకు నష్టం లేకుండా గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని లైసెన్సు కలిగిన ప్రతి వ్యాపారి బిడ్డింగ్‌లో పాల్గొనాలని మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్.జయలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె కార్యాలయంలో వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మార్కెట్‌లో ఉల్లి దిగుబడులు అత్యధికంగా ఉన్నాయని వ్యాపారులు అందరూ కూడా సరైన ధర ను ఇవ్వాలని తెలిపారు. ఇదే అదునుగా రైతులను మోసం చేసేలా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్సులు రెహమాన్, వెంకటేశ్వర్లు వ్యాపారులు పాల్గొన్నారు.

అమావాస్య రోజు అన్నదానం ఎంతో శ్రేష్ఠం..

విశాలాంధ్ర -దేవనకొండ: అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని బుధవారం అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని శివ భక్తులు అయినటువంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు వై వీరేష్, వై సుధాకర్ అన్నారు. అమావాస్య సందర్భంగా దేవనకొండ లోని చెన్నకేశవ స్వామి ఆలయం దగ్గర ఉన్న శివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అమావాస్యకి అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. శివ భక్తులు, దాతలు ముందుకు వచ్చి ప్రతి అమావాస్యకి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు చిన్నారులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే స్వచ్ఛభారత్ సాధ్యం

విశాలాంధ్ర-ఆలూరు .. మాహత్మ గాంధీ కలలుగన్న పరిశుభ్రత భరతవనిని సాధించడమే లక్ష్యంగా, గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సర్పంచ్ అరుణదేవి, బెంగళూరు కిషోర్ స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గాంధీ కలలుగన్న స్వచ్ఛత అములు కోసం ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ 2014లో స్వచ్ఛ భారత్ అభియన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కిషోర్ మాట్లాడుతూ డింగీ,మలేరియా, టైఫాయిడ్ లాంటి విషజ్వరాల బారినపడకుండా ఉండాలంటే స్వచ్ఛత పాటించాలని సూచించారు, కార్యక్రమంలో ఎల్లప్ప, లక్ష్మి, రంగస్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర హెరాళగుంద: హెరాళగుంద గ్రామం సమస్యలను పరిష్కరించాలని మాజీ సర్పంచ్ రాజా పంపన గౌద కోరారు. పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతనలో గ్రామసభ జరిగింది. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ మహాత్ముడికి పూలమాలలు వేసి సర్పంచ్, కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. గ్రామసభలో మాజీ సర్పంచ్ పంపన గౌద మాట్లాడుతూ పెన్షన్లను అర్హులకు అందేలా చూడాలని అనర్హులకు ఇస్తే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. జగనన్న కాలనీలో అనర్హులను ఇంటి పట్టాలు ఇచ్చారని వాటిపై వెంటనే విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులకు గుర్తించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వార్డ్ మెంబర్ మల్లయ్య మాట్లాడుతూ గతంలో కొందరు వేలం పాటలు పాడి బకాయిలు చెల్లించకుండ ఉన్నారని వాటిని వెంటనే వసూలు చేస్తే గ్రామాభివృద్ధికి అనుకూలమవుతుందని అన్నారు. పాల చెరువు అక్రమనకు గురవుతుందని, హిందూ స్మశాన వాటికను కొందరు ఆక్రమించుకున్నారని కొలత చేసి సరిహద్దులు చూపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని మంచినీటి సరఫరా సక్రమంగా అందించాలని కోరారు. గ్రామ కార్యదర్శి తో వార్డ్ మెంబర్ వార్డు మెంబర్ మల్లయ్య వాదనకు దిగారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేశామని అన్నారు. గతంలో వేలం పాటలు దక్కించుకొని బకాయి చెల్లించిన వారికి నోటీసులు ఇచ్చి వసూలు చేస్తామని అన్నారు. 29 లక్షలు నిధులు మంజూరయ్యాయని వాటి ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతామని అందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామసభలో మండల టిడిపి, బిజెపి పార్టీ కన్వీనర్ ఉడాక్టర్ తిప్పయ్య ప్రసాద్,, జనసేన నాయకుడు వరాల వీరేష్, వైకాపా నాయకుడు పంప, అనుమప్ప, బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిదానంద, వార్డు మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

వైయస్సార్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు :(కర్నూలు) .. మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామ ప్రధాన రహదారి లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైసీపీ నాయకులు ముక్కరన్న, అర్లప్ప లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో మంత్రాలయం నియోజకవర్గం శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి,వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి,మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వారు విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం చేయడం అమానుష చర్య అని, పిరికిపందచర్యగా అభివర్ణించారు.పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల జీవితాలలో చిర స్థాయిగా నిలిచారని కొనియాడారు. అలాంటి వ్యక్తి విగ్రహంపై దాడి జరగడం దూరదృష్టకరమన్నారు. విగ్రహంపై దాడి చేయడం సరికాదని ఏదైనా సమస్య ఉంటే డైరెక్టుగా మాట్లాడి తేల్చుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ అంటే గిట్టని వ్యక్తులే వైఎస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని ఘాటుగా విమర్శించారు. విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

టెట్ పరీక్ష కేంద్రాల పరిశీలన

కర్నూలు విశాలాంధ్ర ఎడ్యుకేషన్ : కర్నూల్ నగరంలో టెట్ నిర్వహిస్తున్న డిజిటల్ సెంటర్ సంతోష్ నగర్, పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, కె.వి సుబ్బారెడ్డి కాలేజీ, బృందావనం ఇంజనీరింగ్ కాలేజీ, బుధవారం స్టేట్ అబ్జర్వర్ నరసింహ రావు పరిశీలించారు. పరిశీలించిన వారిలో జిల్లా అధికారి పాల్ తదితరులు ఉన్నారు. మొత్తం ఫ్యాకల్టీతో అయినా మాట్లాడడం జరిగింది. ఆయన సంతృప్తి వ్యక్తం తెలియజేశారు.

అమావాస్య సందర్భంగా విశేష పూజలు

విశాలాంధ్ర - మద్దికెర : మద్దికెర మద్దమ్మ కుంట సమీపంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం కుజగ్రహ సర్పదోష నివారకుడు సంతాన వరదడైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి బుధవారం అమావాస్య సందర్భంగా పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు, సామూహిక హెూమం పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమము నిర్వహించామని ఆలయ నిర్వాహకులు ఎస్.విజయ్ ప్రసాద్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తెలిపారు.

మహాత్ముడి అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్.. విద్యార్థులు స్వచ్ఛతాహి సేవా లక్ష్యంగా మహాత్ముడి అడుగుజాడల్లో నడవాలి ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి. ఎస్. షా వలీ ఖాన్ పిలుపునిచ్చారు. బుధవారం డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు, స్వచ్ఛ భారత్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి. ఎస్. షా వలీఖాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి.ఎస్. షా వలీ ఖాన్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతాహి సేవ, "సింగల్ యూజ్ ప్లాస్టిక్"ఒక సారి ఉపయోగించే ప్లాస్టక్) వినియోగంపై అవగాహన, బహిరంగ ప్రదేశాల్లో పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థలా సేకరణ, శ్రమదానం, మానవహారం వంటి కార్యక్రమాలను ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వారు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. లోకనాథ మాట్లాడుతూ గాంధీజీ చెప్పిన పరిశుభ్రతే పరమాత్మ అనే నినాదాన్ని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో, మురికి వాడల్లో తీసుకెళ్లి ప్రజలను పరిసరాల పరిశుభ్రతపై చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మహబూబ్ బాషా, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటప్ప, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పాల్ కృపాకర్, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను పరిష్కరించుకుందాం

విశాలాంధ్ర, మద్దికెర .. ఎం.అగ్రహారం గ్రామంలో పంచాయతీ అధికారులు, సర్పంచ్ బురుజుల విజయుడు బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ అధికారులు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామ సభలో వివిధ కార్యక్రమాల పై చర్చ, గ్రామ అభివృద్ధి పనులు, పింఛన్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, నీటి వసతులు, ఉపాధి హామీ పథకంలో ఉన్న పలు అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పెద్ద వీరన్న యాదవ్, మాజీ ఎంపీటీసీ గంగన్న గారి రమేష్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ ఆవుల పెద్దన్న, బి ఆనంద్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ దస్తగిరి, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రేవప్ప, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మహాత్మాగాంధీ ఆశయ సాధన కోసం ఆయన చూపిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక చెత్త సంపద షెడ్డు ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి, ఇంజెడు గ్రామ సచివాలయం ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీపీ, ఎంపీడీవో, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్ముడు కీలకపాత్ర పోషించారని, ఆయన నేర్పిన సిద్ధాంతాలు, ఆదర్శలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల ఓబులేసు, జైనాబీ, ఉప సర్పంచ్ మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏపీవో రవి ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.మోహన్ కుమార్ మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి.మోహన్ కుమార్ మాట్లాడుతూ సత్యం అహింస అస్త్రాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం సాధించిన మహనీయుడు మహాత్మ గాంధీ అని, ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడలను నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.మోహన్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు బాలునాయక్ ,ప్రభాకర్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు ప్రపంచార్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అధ్యక్షతన నిర్వహించారు. బుధవారం నాడు పట్టణంలోని అమ్మవారి శాల భవనంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కాలినడకన టంగుటూరి శీనయ్య, ఎస్ఎస్ఎమ్, వంకదారవు ప్రసాద్, వేణుగోపాల్ శెట్టి, భరతుడు, వేముల రామకృష్ణ, చింతలూరు ప్రసాద్, పెండేకంటి ఇనిస్టిట్యూట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, తదితరులు కలిసి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.